విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా ప్రతినిధులు

బిల్కిస్ బానో కేసులో
సుప్రీం తీర్పు బీజేపీకి చెంపపెట్టు
ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత

ఖలీల్‌వాడి, జనవరి 9 : బిల్కిస్ బానో కేసులో దోషులు తిరిగి లొంగిపోవాలని సుప్రీం ధర్మాసనం వెలువరించిన తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత అన్నారు. దోషులకు శిక్షను తగ్గిస్తూ గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధర్మాసనం మొట్టికాయలు వేసిందన్నారు. సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బేటీ బచావో-బేటీ పడావో అని గొప్పలు చెప్పే ప్రధాని మోదీ.. ఓ ఆడబిడ్డపై అఘాయిత్యానికి పాల్పడిన దోషులకు బెయిల్ ఇచ్చి సన్మానాలు చేశారని, కానీ నేరాలకు పాల్పడేవారిలో వణుకు పుట్టేలా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగేలా ఐద్వా ఆలిండియా నేత సుభాషిణి అలీ పిటిషన్ వేసి ఏడాదిన్నరపాటు పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

'బేటీ బచావో-బేటీ పడావో' లక్ష్యాలను సాధించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త స్వప్న

ధర్పల్లి, జనవరి 9 : మహిళా సాధికారత, బాలికల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బేటీ బచావో-బేటీ పడావో' లక్ష్యాలను సాధించాలని మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త స్వప్న సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, వీవో అధ్యక్షులతో మంగళవారం సమావేశం ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను బాలికలు, మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బుజ్జి, సరిత, పోషణ్ అభియాన్ బాధ్యుడు రాంబాబు, ఏపీఎం సునీత పాల్గొన్నారు.

16 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

నిజామాబాద్ క్రైం, జనవరి 9: నగర శివారులోని ఆరో ఠాణా పరిధిలో బాబన్‌సాబ్ పహాడ్ సమీపంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఎస్సైలు అంజయ్య, అజయ్‌బాబు సోమవారం రాత్రి దాడిచేశారు. పేకాడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.39,420 స్వాధీనం చేసుకొని పేకాటరాయుళ్లను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

మట్కా ఆడుతున్న ఐదుగురు..

నగరంలోని ధర్నాచౌక్ వద్ద సెల్‌ఫోన్ సహాయంతో మట్కా ఆడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో సీఐ అంజయ్య, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి సెల్‌ఫోన్లు, రూ.2,200 నగదు స్వాధీనం చేసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

యూజీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభం

ఆర్మూర్‌టౌన్,జనవరి 9: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి మంగళవారం తెలిపారు. అడ్మిషన్లు పొందడానికి ఈ నెల 31 చివరి తేదీ అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దొంగలను పట్టుకున్న రైతులు

ఆర్మూర్‌టౌన్,జనవరి 9: పట్టణంలోని పెర్కిట్ గ్రామ శివారులోఉన్న పంటపొలాల్లో కేబుల్ వైర్ల దొంగలను స్థానిక రైతులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రెండు నెలలుగా పంటపొలాల్లో కేబుల్ వైర్లు, పైపులు చోరీకి గురవుతున్నాయని తెలిపారు. కేబుల్ వైర్లను దొంగిలించిన ముగ్గురికి దేహశుద్ధి చేసినట్లు పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

బోధన్ మున్సిపల్ కార్మికుల ధర్నా

శక్కర్‌నగర్, జనవరి 9: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బోధన్ మున్సిపల్ కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు బండారు మల్లేశ్ మాట్లాడుతూ వేతన, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఐఎఫ్‌టీయూ నాయకుడు బి. మల్లేశ్, కార్మిక సంఘం ప్రతినిధు లు సందీప్, సురేంధర్, గంగాధర్, సాయిలు, భీం, సంజీవ్, లక్ష్మణ్, సైదమ్మ, శంకరమ్మ, లావణ్య, మరియమ్మ, లక్ష్మి, గంగామణి, పోశవ్వ పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో శ్రమదానం

కమ్మర్‌పల్లి, జనవరి 9 : మండలంలోని బషీరాబాద్ క్రికెట్ మైదానంలో జీపీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ సకారం అశోక్, వీడీసీ అధ్యక్షుడు ఆకుల రాజన్న, సెక్రటరీ టి. గంగాధర్, బీసీ అధ్యక్షుడు బందెల రాజు, రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

చదువుల కోసం రూ.25వేల ఆర్థికసాయం

మోర్తాడ్, జనవరి 9: మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన ఆకుల బాలకిషన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయన కూతురు చదువు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రూ.25వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల రాములు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ముమ్మరం

జక్రాన్‌పల్లి/ధర్పల్లి/రుద్రూర్/వర్ని, జనవరి 9 : జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ కొనసాగుతున్నది. ఆయా మండలాల్లో ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులు మంగళవారం పరిశీలించారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని ఆన్‌లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పరిశీలించి ఆపరేటర్లు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో బ్రహ్మానందం, తహసీల్దార్ ఖలీం, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, స్పెషల్ ఆఫీసర్ తిరుమలప్రసాద్ ఉన్నారు. ధర్పల్లి మండలంలో ఇప్పటివరకు 45శాతం డాటా ఎంట్రీ పూర్తయినట్లు ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో రాజేశ్ తెలిపారు. వర్నిలో కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి మధుసూదన్ రావు, ఎంపీవో చందర్ పరిశీలించారు. మొత్తం 10,413 దరఖాస్తులు రాగా, 9వేలకుపైగా వివరాలను నమోదు చేసినట్లు ఎంపీడీవో బషీరుద్దీన్ తెలిపారు. రుద్రూర్ మండలకేంద్రంలో కొనసాగుతున్న డాటా ఎంట్రీని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో బాలగంగాధర్, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీవో సాయిలు ఉన్నారు.

జక్రాన్‌పల్లిలో డాటా ఎంట్రీపై సూచనలిస్తున అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా

బైకులు ఢీ.. యువకుడి మృతి

రాజేశ్ (ఫైల్)

ఇందల్వాయి, జనవరి 9 : రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. ఇందల్వాయి గ్రామానికి చెందిన కుమ్మరి రాజేశ్(16) బైక్‌పై మంగళవారం పొలాని వెళ్తుండగా ఇందల్వాయి తండా నుంచి ముగ్గురితో వస్తున్న మరో బైక్ ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో బైక్‌పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా కేంద్ర దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేశ్ తెలిపారు.

రైలుకింద పడి ఒకరి ఆత్మహత్య

నిజామాబాద్ క్రైం, జనవరి 9: జాన్కంపేట్-నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య మల్కాపూర్-గుండారాం శివారులో మంగళవారం ఓ గుర్తుతెలియని యువకుడు (వయస్సు 30-35) ట్రైన్‌కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించామని, మృతుడి వివరాలు తెలిసిన వారు నిజామాబాద్ రైల్వే పోలీసులు లేదా 8712658591 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి జైలు

నిజామాబాద్ క్రైం, జనవరి 9: జిల్లాలో సోమవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో మార్నింగ్ కోర్టు జడ్జి సయ్యద్ ఖదీర్ 12 మందికి జరిమానా, మరో నలుగురికి జైలు శిక్ష విధించారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో 14 కేసులు నమోదయ్యాయి. వారిని మార్నింగ్ కోర్టులో మంగళవారం ప్రవేశపెట్టగా 12 మందికి రూ.13,500 జరిమానా విధించారు. మరో ఇద్దరికి 3 రోజులపాటు జైలు శిక్ష వేశారు. ధర్పల్లి ఠాణా పరిధిలో పట్టుబడిన ఇద్దరికి కోర్టు 8 రోజుల జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

ఏఎస్సైపై దాడిచేసిన ముగ్గురిపై కేసు..

నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై లీలాకృష్ణ సోమవారం సాయంత్రం శివాజీచౌక్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు యువకులు తాగిన మైకంలో దాడి చేశారు. ఓ బైక్‌ను నడుపుతున్న యువకుడు సుధీర్ అలియాస్ బబ్లూను బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేస్తుండగా వెనుక కూర్చున్న శంకర్, గోపి ఏఎస్సైతో గొడవకు దిగారు. అనంతరం ఎస్సైతోపాటు ఓ కానిస్టేబుల్‌పై ముగ్గురు కలిసి దాడికి పాల్పడ్డారు. ఏఎస్సై లీలాకృష్ణ ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేశామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ముగిసిన ఏబీవీపీ యువజనోత్సవాలు

ఇందల్వాయి, జనవరి 9 : స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ టీయూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాలు మంగళవారం ముగిసాయి. చివరిరోజు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆచార్య రవీందర్‌రెడ్డి హాజరై విద్యార్థులందరూ విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ, రాష్ట్ర బాధ్యుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

చందూర్‌లో బహుజన టీచర్స్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చందూర్/శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, జనవరి 9 : బహుజన ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్‌ను చందూర్ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం మురళీమోహన్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని రామాలయంలో పద్మశాలీ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, నాయకులు అంకు దామోదర్, విష్ణువర్ధన్‌రెడ్డి, సంఘం నాయకుడు దాసు తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ క్యాలెండర్లను ఏసీపీ జగదీశ్ చందర్ ఆవిష్కరించారు. అనంతరం ఏసీపీని క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో తులసి, ఆనంద్, పుష్పాకర్‌రావు, రజనీష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్స్

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 9: వాప్యార, వాణిజ్య సంస్థలు, ఫ్యాక్టరీలు, ట్రస్టుల్లో పనిచేసే కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇవ్వనున్నట్లు తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ఇన్‌చార్జి కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కోర్సుల్లో 2022-23 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందజేస్తామని, ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందాలని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

రుద్రూర్, జనవరి9: మండలంలోని చిక్కడ్‌పల్లి గ్రామస్తులకు సైబర్ మోసాలపై పోలీసులు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అంజాద్‌ఖాన్, గణపతి, నరేశ్ పాల్గొన్నారు.

రామాలయ ట్రస్ట్ చైర్మన్‌కు సన్మానం

సిరికొండ, జనవరి 9 : మండలంలోని తాళ్ల రామడుగు రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, రామాలయ ట్రస్ట్ చైర్మన్ బచ్చు పురుషోత్తంగుప్తాను వీడీసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. బచ్చు గంగారాం, శ్రీనివాస్ స్మారకార్థం రూ. 3 లక్షలతో స్వర్గరథం, డప్పులను అందిచామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్, వీడీసీ సభ్యులు గోపాల్, నరేశ్, రవి, రాజేశ్వర్, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

14న గోదాదేవి కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 9: జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ మందిరంలో ఈ నెల 14న గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

12 నుంచి శూన్యమాసం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 9: శుభకార్యాలకు నిషిద్ధమైన పుష్యమాసం ఈ నెల 12 నుంచి ఆరంభమవుతుందని పంచాంగకర్తలు తెలిపారు. ఈ నెలను శూన్యమాసమని అంటుంటారు. మకర సంక్రమణ కారణంగా జ్యోతిష్య శాస్త్రం ప్రకారం అశుభమని పండితులు చెబుతారు.

ఆయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కళ్యాపూర్‌లో బహుమతులను అందజేస్తున్న ఆయేషా ఫాతిమా

రెంజల్, జనవరి 9 : మండలంలోని కళ్యాపూర్, రెంజల్ గ్రామాల్లో ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన మహిళలకు ట్రస్ట్ చైర్‌పర్సన్ ఆయేషా ఫాతిమా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ ప్రాముఖ్యతను మరింత ప్రోత్సహించేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళ్యాపూర్, రెంజల్ సర్పంచులు కాశం నిరంజని, రమేశ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కాశం సాయిలు, నాయకులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాల పరిశీలన

నికాల్‌పూర్ పంపు హౌస్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ, ఇంజినీర్లు

నందిపేట్, జనవరి 9 : మండలంలోని తల్వేద, వన్నెల్(కె), డొంకేశ్వర్ మండలం మారంపల్లి, నికాల్‌పూర్ ఎత్తిపోతల పథకాల పంపుహౌస్‌లను మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. ఈ నాలుగు ఎత్తిపోతలకు ఆధునీకరణ పనుల కోసం కేసీఆర్ ప్రభుత్వం 4 కోట్ల ఒక లక్ష రూపాయలను మంజూరు చేసింది. ఈ మేరకు పనులు చేపట్టడానికి అధికారులు ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ యశస్వి తెలిపారు. వెంట డీఈ రవికుమార్, ఏఈ ప్రవీన్‌కుమార్, ఐడీసీ ఏఈ నగేశ్, ఎత్తిపోతల కమిటీ చైర్మన్లు భోజారెడ్డి, నారాయణరెడ్డి, చిన్నారెడ్డి, డైరెక్టర్లు ఆయకట్టు రైతులు తదితరులున్నారు.

రోడ్డు నాణ్యత తనిఖీ

నందిపేట్, జనవరి 9 : మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ మండలంలోని మారంపల్లి, డొంకేశ్వర్ రోడ్డు నాణ్యతను మంగళవారం పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. రోడ్డును తవ్వి మెటీరియల్‌ను బయటికి తీసి అందులో ఉన్న నాణ్యతను పరిశీలించారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని ఇంజినీర్లు పేర్కొన్నారు. ఎస్ఈ సుదర్శన్, డీఈ సంగమేశ్వర్, ఏఈ ఇసాక్‌అలీ, శ్రీకాంత్, పర్యవేక్షణ ఇంజినీర్ డీఈ రాజయ్య, ఏఈ బాలాజీ ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకుంటున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు

నందిపేట్, జనవరి 9 : మండలంలోని చౌడమ్మకొండూర్ సమీపంలో లోకేశ్వర్ నందిపేట్‌ప్రధాన రోడ్డు పనులను అడ్డుకుంటున్నవారిపై ఆర్‌అండ్‌బీ అధికారులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 400 మీటర్ల వరకు రోడ్డు పనులు నిలిచిపోయాయని, పనులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ ఏఈ రఘు కోరారు.

వేంపల్లిలో డీఏవో పర్యటన

ముప్కాల్, జనవరి 9: మండలంలోని వేంపల్లిలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ మంగళవారం పర్యటించారు. పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక అధికారులు ఉన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర

ఏఆర్పీ గ్రామంలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

బోధన్ రూరల్/ ఆర్మూర్ టౌన్/ ఎడపల్లి/ వర్ని, జనవరి 9: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్‌తండాలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలు మంగళవారం గ్రామానికి చేరుకోగా .. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. ఆర్మూర్‌లోని తిరుమల కాలనీలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో పూజిత అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. వర్ని మండలం సత్యనారాయణ పురం, వడ్డెపల్లి గ్రామాల్లో ఇంటింటికీ అక్షింతలను అందజేశారు.

'పది' విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

రెంజల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడ్‌లతో విద్యార్థినులు

రెంజల్, జనవరి 9 : మండలంలోని రెంజల్, దూపల్లి, కునేపల్లి, వీరన్నగుట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 60 మంది పదో తరగతి విద్యార్థినులకు నిజామాబాద్ ఉమెన్స్ కళాశాల తరపున పరీక్ష ప్యాడ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శి తాళ్ల సోమలింగం గౌడ్, సీహెచ్ సాయిరెడ్డి, హెచ్ఎంలు అంజనేయులు, ఖాజానసీరుద్దీన్, అనురాధ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో నిరుపేదలకు అన్నదానం

శక్కర్‌నగర్, జనవరి 9: బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో హ్యూమన్స్ రైట్స్ చైర్మన్ దమ్మల్ల జ్యోతిరాజ్ తల్లి చంద్రలీలా జ్ఞాపకార్థం మంగళవారం నిరుపేదలకు అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ రాయల్, దమ్మల్ల జ్యోతిరాజ్ కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దమ్మల్ల జ్యోతిరాజ్, లయన్స్ ప్రతినిధులు కటకం రమేశ్, రమేశ్ పవార్, జ్ఞానేశ్వర్, రవి, గిరి, పీఎస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పరిహారం పంపిణీలో పొరపాట్లు వాస్తవమే

నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్‌కుమార్

నవీపేట, జనవరి 9: నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భూముల కోల్పోయిన రైతులకు పరిహారం పంపిణీలో కొన్ని పొరపాట్లు చోటుచేసుకున్నది వాస్తవమేనని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ కుమార్ అన్నారు. ఆ భూములను తిరిగి సర్వే చేయించి రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని కోస్లీ జీపీ కార్యాలయంలో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన 70 మంది రైతులకు సంబంధించిన భూములు రోడ్డు నిర్మాణంలో పోగా.. ప్రభుత్వం నష్టపరిహారం మం జూరు చేసిందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందకపోగా.. కొంత మందికి తమ భూములు కోల్పోకపోయినా పరిహారం తీసుకున్నారని చెప్పారు. పరిహారం డబ్బులు తీసుకున్న రైతులు తిరిగి ప్రభుత్వానికి వాపస్ చేయాలని లేని పక్షంలో వారి భూములను ప్రభుత్వం మార్క్ చేసి స్వాధీనం చేసుకుంటుందని ఆర్డీవో స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయినా పరిహారం ఇవ్వకపోడంపై అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 23 న ఫీల్డ్ విజిట్ చేసి రీ సర్వే చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. తహసీల్దార్ ధన్వాల్, సర్పంచ్ నిలేష్ కుమార్, ఆర్ఐ మోహన్, ఆర్‌అండ్‌బీ ఏఈ సతీశ్, ఆర్డీవో సిబ్బంది సూర్యం, సర్వేయర్లు గంగాధర్, దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ JAGARAMPALLI SANTHOSH (Old name) H.No.1-44/3, Vill: Palem, Mdl: Morthad, Dist. Nizamabad, T.S., Hence changed my name as JAGURAMPALLY SANTHOSH REDDY (new name)

NTZ-324506

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గంజాయి విక్రేతల అరెస్టు

బోధన్‌లో గుట్టుచప్పుడు కాకుండా మూడేండ్లుగా విక్రయాలు

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

శక్కర్‌నగర్, జనవరి 9: బోధన్ ప్రాంతంలో మూడేండ్లుగా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న షేక్ అహ్మద్‌తోపాటు అతడికి సరఫరా చేస్తున్న మహారాష్ట్రకు చెందిన పార్వతీబాయిని అరెస్టు చేసినట్లు ఏసీపీ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ సీఐ బి. వీరయ్య సూచనల మేరకు ఎస్సై మహేందర్ సిబ్బందితో కలిసి బోధన్‌లోని అనీసానగర్ ప్రాంతంలోని మదీనా మజీద్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన షేక్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో మహారాష్ట్రలోని కొండల్‌వాడిలో ఉంటున్న పార్వతీబాయి నుంచి తాను గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు ఒప్పుకొన్నాడు. దీంతో ఆమెను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయిని చిన్న పాకెట్ల కింద మార్చి రూ. 50 నుంచి రూ. 100 వరకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. పార్వతీబాయి నాందేడ్‌లోని అహ్మద్, నాయిగావ్‌కు చెందిన చౌహాన్ నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందని ఏసీపీ వివరించారు. ప్రస్తుతం షేక్ అహ